# Retirement Felicitation of
# Dr. C. Lokanatha Reddy, Dept. of Computer Science

తేది:30.06.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య సి.లోకనాథరెడ్డి మంగళవారం పదవీ విరమణ చెందారు. ఈ సందర్భంగా వర్శిటీ సెనేట్ హాలులో పదవీ విరమణ సభను ఏర్పాటు చేశారు. ఆచార్య సి.లోకనాథరెడ్డిని వర్శిటీ తరపున ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి.శ్రీనివాసకుమార్‌లు శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించారు. ప్రస్తుతం కోవిడ్-19 విస్తృతి దృష్ట్యా భౌతిక దూరం పాటిస్తూ ఫేస్ మాస్కులను వేసుకుని వర్శిటీ పీఠాధిపతులు, విభాగాధిపతులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వర్శిటీ అభివృద్ధికి ఆచార్య సి.లోకనాథరెడ్డి చేసిన సేవలను కొనియాడారు.





